# కరెంట్ అఫైర్స్

## జాతీయం

1. కింది అంశాల్లో సరైనవి?

ఎ) గ్రామీణ ప్రాంతాల్లోని నివాస సముదాయాలు, వ్యవసాయ మార్కెట్లు, ఉన్నత పాఠశాలలు, ఆస్పత్రులకు రహదారుల అనుసంధానం కల్పించేందుకు 'ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన - 3' ను ప్రారంభించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

బి) ఈ పథకం కింద రాష్ట్రాల్లో 1.25 లక్షల కి.మీ. రోడ్లు వేస్తారు. దీనికి రూ. 80,250 కోట్లు అవసరమని అంచనా.

సి) మొత్తం ఖర్చును కేంద్రం, రాష్ట్రాలు 60 : 40 నిష్పత్తిలో పంచుకుంటాయి. 2019 - 20 నుంచి 2024 - 25 మధ్యకాలంలో ఈ పథకం అమలవుతుంది.

డి) మైదాన ప్రాంతాల్లో 150 మీటర్లు, హిమాలయ - ఈశాన్య రాష్ట్రాల్లో 200 మీటర్ల పొడవున వంతెనలు నిర్మించడానికి అవకాశం కల్పిస్తారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

2. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే కృత నిశ్చయంతో కేంద్ర ప్రభుత్వం ఏ కమిషన్ నివేదిక మేరకు పంటల మద్దతు ధరలు నిర్ణయిస్తోంది? (ఈ కమిషన్ 2022 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని రెట్టింపు చేయడానికి కొత్త విధానం తీసుకురావాలని నిర్ణయించింది.)

1) స్వామినాథన్ కమిషన్ 2) బిమల్ జలాన్ కమిషన్
3) రంగరాజన్ కమిషన్ 4) విజయ్ కేల్కర్ కమిషన్

3. బ్రాండ్ ఫైనాన్స్ సంస్థ విడుదల చేసిన భారత్‌లో అత్యంత విలువైన 100 బ్రాండ్ల జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన సంస్థలు వరుసగా? (ఈ సంస్థ ఇంగ్లండ్‌కు చెందినది)

1) టాటా గ్రూప్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఎల్ఐసీ
2) టాటా గ్రూప్, ఎల్ఐసీ, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ
3) టాటా గ్రూప్, ఎస్‌బీఐ, ఎల్ఐసీ, ఇన్ఫోసిస్
4) టాటాగ్రూప్, ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, ఎస్‌బీఐ

4. భారత గగనతల రక్షణ వ్యవస్థ (ఏడీఎస్)ను బలోపేతం చేసేందుకు అత్యాధునిక 'నావల్ ఎంఆర్‌శామ్ (ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే మధ్య శ్రేణి క్షిపణి)' వ్యవస్థలను భారత్‌కు అందించేందుకు ఏ దేశం రూ. 345 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది?

1) అమెరికా 2) రష్యా 3) ఇజ్రాయెల్ 4) ఫ్రాన్స్

**సమాధానాలు:** 1-4 2-1 3-2 4-3.

## అంతర్జాతీయం

1. ఫ్రాన్స్ జాతీయ దినోత్సవమైన బాస్టిల్ డేను పారిస్‌లో ఏ రోజున నిర్వహించారు?

1) 2019 మే 14 2) 2019 జూన్ 14
3) 2019 జులై 14 4) 2019 ఆగస్టు 14

www.eenadupratibha.net

**2.** క్రికెట్ ప్రపంచకప్ - 2019 కి సంబంధించి సరైంది?

ఎ) అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 397/6 పరుగులు చేసింది. ఈ టోర్నీలో ఓ మ్యాచ్‌లో ఇదే అత్యధిక స్కోరు.

బి) విజేతగా నిలిచిన ఇంగ్లండ్‌కు రూ. 27.42 కోట్లు, రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్‌కు రూ. 13. 71 కోట్లు, సెమీస్ పరాజితులకు రూ. 5.48 కోట్ల చొప్పున ప్రైజ్‌మనీ లభించింది.

సి) ఫైనల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బెన్‌స్టోక్స్ (ఇంగ్లండ్), మ్యాన్ ఆఫ్ ది టోర్నీగా న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ నిలిచారు.

డి) అత్యధికంగా 5 సెంచరీలను రోహిత్ శర్మ (ఇండియా), 7 అర్ధ సెంచరీలను షకిబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) నమోదు చేశారు. ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ అత్యధికంగా 22 సిక్సర్లు కొట్టాడు. టోర్నీ మొత్తం సెంచరీల సంఖ్య 31.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, డి మాత్రమే 4) అన్నీ

**3.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) భారత నౌకాదళ విశ్రాంత ఉద్యోగి కుల్ భూషణ్‌కు పాకిస్థాన్ సైనిక న్యాయస్థానం విధించిన మరణ శిక్ష తీర్పును పునఃసమీక్షించాలని, అప్పటివరకు శిక్ష అమలును నిలిపివేయాలని 2019 జులై 17న అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) తీర్పు ఇచ్చింది.

బి) నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో ఉన్న ఐసీజే ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ ఖవి అహ్మద్ యూసుఫ్ ఈ తీర్పునిచ్చారు. యూసుఫ్ నేతృత్వంలోని 16 మంది సభ్యుల ధర్మాసనం 15 - 1 మెజార్టీతో 42 పేజీల తీర్పును వెలువరించింది.

సి) కుల్ భూషణ్ జాదవ్ కేసులో న్యాయవాది హరీష్ సాల్వే భారత్ తరపున వాదించారు.

డి) ఈ కేసులో న్యాయవాదిగా హరీష్ సాల్వే తీసుకున్న ఫీజు ఒక్క రూపాయి.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, సి, డి మాత్రమే 4) అన్నీ

**సమాధానాలు:** 1-3 2-4 3-4.

## రాష్ట్రీయం

**1.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు జీవనోపాధి కల్పనలో భాగంగా ఆర్థిక చేయూత ఇచ్చేందుకు ఉద్దేశించిన వైఎస్ఆర్ చేయూత పథకానికి రూ. 12,126 కోట్లు అవసరమవుతాయని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

బి) ఈ పథకం కింద 45 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు నాలుగేళ్లలో రూ. 75 వేల చొప్పున విడతల వారీగా చెల్లిస్తామని సీఎం జగన్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు.

సి) 2020 - 21 ఆర్థిక సంవత్సరం నుంచి దీన్ని అమలు చేయనున్నారు.

డి) ప్రజాసాధికార సర్వే ఆధారంగా ఈ పథకానికి 16,16,917 మంది అర్హత సాధిస్తారని అంచనా వేశారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**2.** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఉచితంగా సివిల్స్ కోచింగ్ అందించే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పేరును నూతన ప్రభుత్వం ఏమని మార్చింది?

1) జగనన్న విద్యోన్నతి 2) వైఎస్ఆర్ విద్యోన్నతి

3) రాజన్న విద్యోన్నతి 4) మహానేత విద్యోన్నతి

**3.** సమోవా రాజధాని అపియాలో జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో యూత్ కేటగిరీలో 81 కిలోల విభాగంలో స్వర్ణం సాధించిన కడప జిల్లాకు చెందిన క్రీడాకారుడు?

1) ఆదిబోయిన శివరామకృష్ణ యాదవ్ 2) చలువాది శ్రీరామకృష్ణా రెడ్డి

3) కపిలవాయి శ్రీనివాస సాయి 4) ఇల్లెందు మురళీకృష్ణ చౌదరి

www.eenadupratibha.net

4. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తూ దేశంలోనే గుర్తింపు పొందిన మిషన్ భగీరథ మంచినీటి పథకం నాలెడ్జ్ సెంటర్‌ను ఏ నియోజక వర్గ పరిధిలోని కోమటిబండ గుట్టపై ఏర్పాటు చేస్తున్నారు? (మిషన్ భగీరథ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారంతో ఈ సెంటర్‌ను అభివృద్ధి చేస్తున్నారు.)

   1) ఆందోల్  2) గజ్వేల్  3) జహీరాబాద్  4) సంగారెడ్డి

5. తెలంగాణలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది? (తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లు - ఎస్టాబ్లిష్‌మెంట్ రెగ్యులేషన్ - 2018కి గత ఏడాది మార్చి 28న చట్టసభలు ఆమోదం తెలిపాయి. ప్రైవేటు వర్సిటీల్లోని కోర్సుల్లో ప్రత్యేకంగా 25 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకు కేటాయిస్తారు. సామాజిక రిజర్వేషన్లు వర్తించవు.)

   1) 2019 మే 15  2) 2019 జూన్ 15  3) 2019 జులై 15  4) 2019 ఆగస్టు 15

**సమాధానాలు:** 1-4 2-2 3-1 4-2 5-3.

## ఇతరాలు

1. ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ టోర్నమెంట్‌లో 100వ విజయం నమోదు చేసి తద్వారా ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 100 విజయాలు సాధించిన తొలి ప్లేయర్‌గా ఎవరు రికార్డు సృష్టించారు?

   1) రోజర్ ఫెదరర్  2) ఆండీ ముర్రే  3) రఫెల్ నాదల్  4) నోవాక్ జకోవిచ్

2. భారత్ - రష్యా రెండో వ్యూహాత్మక ఆర్థిక చర్చల కార్యక్రమాన్ని (ఐఆర్ఎస్ఈడీ) 2019 జులైలో ఎక్కడ నిర్వహించారు?

   1) దిల్లీ  2) మాస్కో  3) ముంబయి  4) సింగపూర్

3. ఏ నగరంలోని ప్రఖ్యాత 'లక్ష్మణ్ ఝూలా' (లక్ష్మణుడి వంతెన)ను 2019 జులై 12న మూసివేశారు? (బ్రిటిష్ హయాంలో 1923లో గంగానదిపై నిర్మించిన ఈ వంతెన ప్రస్తుతం కనీస మరమ్మతులకు వీల్లేనంతగా దెబ్బతినడంతో ఈ చర్య తీసుకున్నారు.)

   1) వారణాసి  2) రిషికేష్  3) కాన్పూర్  4) పట్నా

4. దేశంలోనే తొలిసారిగా ఏ రాష్ట్రంలో (కన్నూరులో) 'బీ ఎట్ కివిజో' అనే రెస్టారెంట్‌లో రోబోలతో వడ్డించే కార్యక్రమాన్ని ప్రారంభించారు? (అయిదు అడుగుల ఎత్తు ఉండే 3 రోబోలను చైనా నుంచి దిగుమతి చేసుకున్నారు. వీటికి అలీనా, హెలెన్, జెన్ అని పేర్లు పెట్టారు)

   1) తమిళనాడు  2) కర్ణాటక  3) కేరళ  4) గోవా

5. చంద్రయాన్ - 2లోని ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌లలో పరిశోధనల కోసం మొత్తం ఎన్ని పరికరాలు ఉన్నాయి? (ఇవన్నీ దేశీయంగానే రూపొందించారు. ఇవి ప్రధానంగా జాబిల్లిపై నీటి జాడను అన్వేషిస్తాయి. ఖనిజాలు, ఉష్ణోగ్రతలకు సంబంధించిన డేటాతో పాటు అక్కడి బిలాలు, మూలకాలు, ఖనిజాల తీరును విశ్లేషించి త్రీడీ మ్యాప్‌లను రూపొందిస్తాయి. భవిష్యత్ అవసరాల కోసం ఉపయోగపడే డేటాను అందిస్తాయి. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన లేజర్ రిట్రో రిఫ్లెక్టోమీటర్ అర్రే (ఎల్ఆర్ఏ) కూడా వ్యోమనౌకలో ఉంది.)

   1) 11  2) 13  3) 15  4) 17

6. ఏ బ్యాంక్ 'అభి' పేరుతో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత చాట్ బాట్ సేవలను ప్రారంభించింది? (ఏఐ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ అల్గారిథమ్‌ల ఆధారంగా పనిచేసే ఈ ఇంటరాక్టివ్ అసిస్టెంట్ కష్టమర్ల ప్రశ్నలకు మిల్లీ సెకన్లలో సమాధానాలు అందజేస్తుంది.)

   1) భారతీయ స్టేట్ బ్యాంక్  2) ఐసీఐసీఐ బ్యాంక్
   3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్  4) ఆంధ్రా బ్యాంక్

**సమాధానాలు:** 1-1 2-1 3-2 4-3 5-2 6-4.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**